నర్సింహులపేట టు సూర్యాపేట

- యథేచ్ఛగా రేషన్ బియ్యం దందా
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- పేదల బియ్యం దళారుల జేబుల్లోకి..


పట్టుబడిన రేషన్ బియ్యం (ఫైల్)

నర్సింహులపేట: ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న పీడీఎస్ బియ్యం నర్సింహులపేట మండలంలో రేషన్ డీలర్లకు, అధికారులకు, వ్యాపారులకు కాసుల వర్షంగా మారింది. పేదలకు ఉచితంగా ఇస్తున్న బియ్యంను డీలర్లు లబ్ధిదారుల నుంచి కేజీకి రూ.4లకు కొనుగోలు చేసి మధ్యదళారులకు రూ.10లకు అమ్ముకొని జేబులు నింపుకుంటున్నారు. మండలంలోని 21గ్రామాల్లో డీలర్లు మూడు టీంలుగా ఏర్పడి సీనియర్ డీలర్ అధ్యక్షతన పోలీసు, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులకు కమీషన్లు మాట్లాడి గుట్టు చప్పుడు కాకుండా అర్ధరాత్రి బియ్యంను తరలిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. గతంలో సరఫరా చేసిన వ్యాపారులకు గుడ్‌బై చెప్పి, ఈ మధ్యన సూర్యాపేట వ్యాపారులతో డీలర్లు మాట్లాడుకొని దందా చేస్తున్నారు. మండలంలో 22 షాపుల్లో 9,100 కార్డులకు నెలకు 1600 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం సరఫరా అవుతుండగా ఇందులో సుమారుగా 800 నుంచి 1000 క్వింళ్ల బియ్యం చీకటి దందాలో వెళ్తుంది. ప్రధానంగా నర్సింహులపేట, పెద్దనాగారం, ముంగిమడుగు కేంద్రాలుగా ఏర్పడి బియ్యంను రాత్రి వేళల్లో ఆటోలు, టాటా ఏసీల్లో తరలిస్తున్నట్లు సమాచారం.

లోపించిన పర్యవేక్షణ

రెవెన్యూ అధికారులు పర్యవేక్షణ చేయకపోవడంతో మండలంలో రేషన్‌డీలర్ల బియ్య దందాకు అడ్డులేకుండా పోయింది. ప్రస్తుతం వచ్చిన బియ్యం కోటాలో ఎంత మేరకు లబ్ధిదారులకు ఇస్తున్నారో.. ఎంత అక్రమంగా అమ్ముతున్నారో.. తెలియని పరిస్థితి నెలకొంది. గతంలో రేషన్ షాపులను రెవెన్యూ అధికారులు పర్యవేక్షణ చేసేవారు, ప్రస్తుతం ఒక్కరూ కూడా కన్పించడం లేదు. పేదలకు ఇస్తున్న బియ్యం అక్రమంగా పక్కదారి పడుతున్నా ఏ అధికారి పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

చర్యలు తీసుకుంటాం..

గతంలో రేషన్ డీలర్లు డీడీలు పట్టుకొని మీటింగులకు కార్యాలయానికి వచ్చేవారు. ప్రస్తుతం ఉచిత బియ్యం కావడంతో ఆఫీసుకు రావడం లేదు. బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి. ఎవరైనా ఎక్కడైన రేషన్ బియ్యం నిల్వ చేస్తే కేసులు నమోదు చేస్తాం.

– చప్పిడి నాగరాజు, తహసీల్దార్

ఘనంగా బతుకమ్మ సంబురాలు


మహబూబాబాద్ అర్బన్: నలంద డిగ్రీ కళాశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు


గార్ల: సీహెచ్‌సీలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న వైద్యసిబ్బంది

జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల, శ్రీచైతన్య ఒకేషనల్ కళాశాలలో, వికాస్ డిగ్రీ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. అలాగే గార్లలోని సీహెచ్‌సీ ఆస్పత్రిలో వైద్యసిబ్బంది బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

– మహబూబాబాద్ అర్బన్/గార్ల/తొర్రూరు


తొర్రూరు: ప్రభుత్వ జూనియర్ కాలేజీలో..

క్లుప్తంగా

సెల్ టవర్‌ను తొలగించాలని వినతి



మహబూబాబాద్: జిల్లా కేంద్రంలోని అడ్వకేట్ కాలనీలో ఏర్పాటు చేసిన సెల్ టవర్‌ను వెంటనే తొలగించాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి డిమాండ్ చేశాడు. అడ్వకేట్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో కమిషనర్ నోముల రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. టవర్ రేడియేషన్‌తో చర్మ సంబంధిత వ్యాధులు సంక్రమిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు రమచంద్రారెడ్డి, తిరుమలేష్ పాల్గొన్నారు.

‘ఈటల’ను సత్కరించిన బీజేపీ శ్రేణులు



తొర్రూరు: పట్టణానికి విచ్చేసిన మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను శనివారం మండల బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ తండ్రి ఇటీవల మరణించగా పరామర్శలో భాగంగా ఊకల్ తండాకు వెళ్తుండగా మార్గం మధ్యలో ఈటల తొర్రూరులో కొద్దిసేపు ఆగారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చీకటి మహేష్, పల్లె కుమార్, పూర్ణచందర్, కాగు నవీన్, పైండ్ల రాజేష్, విష్ణువర్ధన్‌చారి, నూకల నవీన్ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో గడ్డం వెంకటస్వామి జయంతి



మహబూబాబాద్: జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ వెంకటస్వామి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గడ్డం వెంకటస్వామి ఎంపీగా, కేంద్ర, రాష్ట్ర మంత్రిగా, ఎమ్మెల్సీగా పదవులు చేపట్టారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు సేవలందించారన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నర్సింహస్వామి, డీసీఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రదానం



తొర్రూరు: పట్టణ వాసి యలక రఘునాథ్‌రెడ్డి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్‌లో ఉన్న మానస సరోవర్ గ్లోబల్ యూనివర్సిటీ నుంచి ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టరేట్ సాధించారు. డాక్టర్ రాజ్‌కిశోర్ పాఠక్ పర్యవేక్షణలో విద్యలో మానసిక ఆరోగ్యం, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ మధ్య సంబంధం అనే అంశంపై ఆయన పీహెచ్‌డీ పూర్తి చేశాడు. పరిశోధన విజయవంతంగా పూర్తి చేసిన ఆయన తాజాగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. ఆయన ప్రస్తుతం మండలంలోని డీఆర్‌ఎస్ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్నారు.

365 రకాల ప్రసాదాలతో నైవేద్యం సమర్పణ



మహబూబాబాద్ రూరల్: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో శనివారం దుర్గాదేవి అమ్మవారికి 365 రకాల ప్రసాదాలను భక్తులు నైవేద్యంగా సమర్పించి పూజలు చేశారు. కార్యక్రమంలో చౌడవరపు మోహన్ రావు, మంజువాణి, ఇమ్మడి రవికుమార్, గీతారాణి, శ్రీరంగం కిశోర్, సుభాషిణి, చౌడవరపు సుజాత, శ్రీరాం రమణ, గెల్లి మురళి, అర్చకులు తాటిపాముల నరసింహమూర్తి, దుర్గాప్రసాద్, మారేపల్లి కౌశిక్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీలో ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయాలి


మాట్లాడుతున్న చాగంటి ప్రభాకర్

మహబూబాబాద్ అర్బన్: డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టుల్లో ర్యాంక్‌లు సాధించిన ఎస్సీ, ఎస్టీల అభ్యర్థులకు రోస్టర్ పాయింట్స్‌లో సరైన న్యాయం చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్ డిమాండ్ చేశాడు. జిల్లా కేంద్రంలోని ఫాతిమా హైస్కూల్‌లో డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కేంద్రంను సంఘం నాయకులు శనివారం సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈడబ్ల్యూఎస్ కోట ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యర్థులకు డీఎస్సీలో తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కోటాను పది నుంచి మూడు శాతానికి తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మాలోత్ శివ, సంఘాల నాయకులు పొర్నంది రామయ్య, మాలోతు భద్రు నాయక్, భాస్కర్, సర్దార్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

16న ధ్వజస్తంభ ప్రాణప్రతిష్ఠ


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

గార్ల: ఈనెల 16వ తేదీన మద్రిగూడెం వేట వెంకటేశ్వరస్వామి ధ్వజస్తంభ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య వెల్లడించారు. ధ్వజస్తంభ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం కరపత్రాలను శనివారం ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. తొలుత ఎమ్మెల్యేకు మద్రిగూడెం నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చకుడు రామాయణం రామాచార్యులు మాట్లాడుతూ.. ఈనెల 13 నుంచి 16 వరకు ధ్వజస్తంభ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం 3రోజుల పాటు దేవాలయం ప్రాంగణంలో 11 మంది వేదపండితులచే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, భూక్యా కస్నానాయక్, పుల్లఖండం రమేష్‌బాబు, పీఏసీఎస్ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, భూక్యా నాగేశ్వరరావు, కుటుంబరావు, ఉపేందర్, దనియాకుల రామారావు, మండా రాముగౌడ్ పాల్గొన్నారు.

అధునాతన పద్ధతుల్లో సాగు చేపట్టాలి


కార్యక్రమంలో పాల్గొన్న ఏజీఎం చంద్రశేఖర్

తొర్రూరు రూరల్: అధునాతన పద్ధతుల్లో సాగు చేపట్టాలని నాబార్డు ఏజీఎం ఎల్. చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని చీకటాయపాలెంలో స్పందన సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాల దుకాణాన్ని శనివారం నాబార్డు ఏజీఎం ప్రారంభించారు. ఏఓ శ్రీదేవితో కలిసి ఏజీఎం మాట్లాడుతూ.. పంటలకు చీడపీడలు రాకుండా నివారించేందుకు డ్రోన్ ద్వారా పురుగు మందులు పిచికారీ చేసేలా రైతులను సన్నద్ధం చేస్తున్నామన్నారు. రైతులకు గిట్టుబాటు ధర వచ్చే పంటలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చొప్పరి సోమయ్య, సీఈఓ లింగయ్య, ఆయిల్‌ఫెడ్ జిల్లా ఇన్‌చార్జ్ రాములు, ప్రతినిధులు పరశరాములు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం పోరాటం


కేవీపీఎస్ జెండా ఎగురవేస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్: సామాజిక న్యాయం కోసం కేవీపీఎస్ ప్రతిఘటన పోరాటాలు నిర్వహిస్తున్నదని సంఘం జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర మహేష్ అన్నారు. శనివారం మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 29, 30వ వార్డుల్లో కేవీపీఎస్ 26 వసంతాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో చీపిరి యాకయ్య, చాగంటి భాగ్యమ్మ, మచ్చ వెంకన్న, రాయికంటి సమ్మయ్య, నూనె శ్రీనివాస్, బేతమల్ల విజయ, దైద సురేందర్, మట్టినరేష్, మాదాసు రాజు, శంకర్ పాల్గొన్నారు.

అమ్మవారి సన్నిధిలో అన్నదానం


మహబూబాబాద్ రూరల్: అన్నదాన వితరణ చేస్తున్న వీరభద్రం, తదితరులు


కురవి: గొల్లగుట్ట బజార్‌లో..


గార్లలో..

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ పట్టణంలోని వేంకటేశ్వర బజారులోని స్వయంభూ శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవాలయ ఆవరణలో కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవారి సన్నిధిలో శనివారం భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. మొదటగా దుర్గామాతకు కమిటీ బాధ్యులు, భక్తులు పూజలు చేసి అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు గద్దె రవి, అధ్యక్షుడు అలుగువెల్లి వీరభద్రం, యువకులు పాల్గొన్నారు.

గార్ల: గార్లలోని ఏవీఆర్ ఫంక్షన్‌హాలు ఎదుట ప్రతిష్ఠించిన దుర్గాదేవి మండపం ఎదుట శనివారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గూగులోత్ శ్రీనివాస్, గోదా గోపాల్‌జైన్, ఒబిటిశెట్టి లక్ష్మీనరసింహారావు పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలోని గొల్లగుట్ట బజార్‌లో దుర్గాదేవి అమ్మవారి మండపం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు


మహబూబాబాద్ రూరల్: పూజలు చేస్తున్న భక్తులు


గూడూరు: కూరగాయల అలంకరణలో..


కేసముద్రం: సామూహిక రుద్రాభిషేకం నిర్వహిస్తున్న భక్తులు


మరిపెడ రూరల్: వీరారంలో అన్నపూర్ణాదేవి అవతారంలో..


గార్ల: శివాలయంలో..


దోర్నకల్: గొల్లచర్లలో భవాని దీక్షలో భక్తులు


మాంగళ్యగౌరీదేవి పూజల్లో పాల్గొన్న భక్తులు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు శనివారం అమ్మవారు అన్నపూర్ణేశ్వరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గామాతకు కూరగాయలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యంలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం మండపాల వద్ద నిర్వాహకుకలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్

సంక్షిప్త సమాచారం

పైపులైన్ పనులు ప్రారంభం

బయ్యారం: మండలంలోని కొత్తపేట పంచాయతీలో రూ.5లక్షలతో నిర్మిస్తున్న తాగునీటి పైపులైన్ పనులను శనివారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తపేట పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ, కొమరంభీం కాలనీ, హేమ్లాతండాలో నెలకొన్న నీటిసమస్య పరిష్కారానికి పైపులైన్ నిర్మించనున్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



తొర్రూరు రూరల్: ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి ఈజీఎస్ సిబ్బంది ఆర్థిక చేయూతనందించారు. ఈజీఎస్ సిబ్బంది రూ.39వేలు సేకరించి సదరు మొత్తాన్ని పోస్టాఫీస్‌లో మృతుడి కుమార్తెల పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. శనివారం సదరు పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో టీఏల సంఘం జిల్లా అధ్యక్షుడు కుక్కల కృష్ణ, ఎఫ్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు గాంధీ, నాయకులు మంచాల కుమార్, బాల్నె సతీష్, లింగమూర్తి ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి ఎర్రజెండానే మార్గం

నెహ్రూసెంటర్: ప్రజల సమస్యల పరిష్కారానికి ఎర్రజెండానే మార్గమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సమ్మెట రాజమౌళి అన్నారు. శనివారం పట్టణంలోని తోట భిక్షం నగర్ శాఖ మహాసభలు అనిత, రషీద్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో అల్లి శ్రీనివాస్‌రెడ్డి, హేమానాయక్, తజ్జు, గుండు సురేష్ పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

కేసముద్రం: మండల కేంద్రంతోపాటు, అర్పనపల్లి, ధన్నసరి గ్రామాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు పాదిల నర్సింహరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ గుగులోతు లక్ష్మణ్‌నాయక్ మాట్లాడారు. అనంతరం రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల మండల కన్వీనర్‌గా కేసముద్రంవిలేజ్‌కి చెందిన గాంతి వెంకట్‌రెడ్డిని నియమించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్, తుంపిళ్ల శ్రీనివాస్, భువనగిరి ఉపేందర్, ఉప్పునూతల రమేష్, మధుకర్, నవనీత్ పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

మరిపెడ రూరల్: ఇటీవల గాలివాన బీభత్సానికి మండలంలోని గుండెపుడి గ్రామానికి చెందిన వడ్లకొండ వీరన్న, సోమక్క, రాజేష్‌కు చెందిన ఇళ్లపై వేపచెట్టు కూలడంతో ఇళ్లు నేలమట్టమయ్యాయి. విషయం తెలుసుకున్న సీపీఎం నాయకులు బాధిత కుటుంబాలకు శనివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీపీఎం ప్రధాన కార్యదర్శి గుండగాని మధుసూదన్, బోడపట్ల రాజశేఖర్, షేక్ షరీఫ్, శ్రీనివాస్‌రెడ్డి, ఇమామ్‌సాబ్ పాల్గొన్నారు.

దుస్తుల అందజేత



మహబూబాబాద్ రూరల్: వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యే మురళీనాయక్ జన్మదినోత్సవం సందర్భంగా రెడీమెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు రెండు లక్షల రూపాయల విలువగల దుస్తులను శనివారం ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో రెడీమెడ్ అసోసియేషన్ అధ్యక్షుడు భువనగిరి గిరిధర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి వేమిశెట్టి కిరణ్, కోశాధికారి సోమ కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు మాలె హేమచందర్, ఘణపురపు అంజయ్య పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

నెల్లికుదురు: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, చేసే వరకు వదిలిపెట్టమని సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యుడు గునుగంటి రాజన్న అన్నారు. మండలంలోని నైనాల గ్రామంలో శనివారం సీపీఎం గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి తిలక్ బాబు, బాబుగౌడ్, సైదులు, నర్సయ్య, పుల్లయ్య, శ్రీనివాస్, వెంకన్న, సునీల్ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

గూడూరు: జిల్లా కేంద్రంలో ఈనెల 8వ తేదీన పోలీసుల ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీయువకులకు నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై గిరిధర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో శనివారం ఆటో ద్వారా జాబ్ మేళా ఫ్లెక్సీతో మండలంలో చేపట్టే ప్రచారాన్ని ఎస్సై ప్రారంభించి మాట్లాడారు.

పరామర్శ..

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌కి చెందిన వేంశెట్టి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈమేరకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించాడు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించాడు. కార్యక్రమంలో గుతుప రమేష్, సుధాకర్, అశోక్, శ్రీను, కళాధర్, ప్రవీణ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో పొద్దుతిరుగుడు విత్తనాలు

మరిపెడ రూరల్: మండల కేంద్రంలోని వ్యవసాయ కేంద్రంలో పొద్దుతిరుగుడు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి బోడ వీరసింగ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మరిపెడ వ్యవసాయ కార్యాలయంలో కేవలం 20 నుంచి 30 కిట్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. కావాల్సిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకొని రావాలని కోరారు.

పక్కా భవనాలు నిర్మించాలి

గార్ల: మండలంలో అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించాలని బీఎస్పీ ఇల్లెందు నియోజకవర్గం అధ్యక్షుడు అజ్మీరా వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. శనివారం పెద్దకిష్టాపురం పంచాయతీలో శిథిలావస్థకు చేరుకున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

ఎరువుల యాజమాన్యం ముఖ్యం


రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

మహబూబాబాద్ రూరల్: ఆయిల్‌ఫాం పంటల్లో ఎరువుల యాజమాన్యం చాలా ముఖ్యమని ఆయిల్ ఫెడ్ ఆఫీసర్లు నర్మద, కరుణాకర్, మల్యాల కేవీకే పంట ఉత్పత్తి శాస్త్రవేత్త బి.క్రాంతికుమార్, ఉద్యాన అధికారి శాంతిప్రియదర్శిని అన్నారు. మండలంలోని కంబాలపల్లి గ్రామంలోని నీలం రాజయ్య ఆయిల్‌ఫాం తోటలో శనివారం రైతుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డ్రిప్ డీసీఓ అశోక్, క్లస్టర్ ఏఈఓ రంజిత్ పాల్గొన్నారు.